ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 11.07.2024 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. 2024 – 25 కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్రమోది – ఢిల్లీలోని నీతి ఆయోగ్ లో ప్రముఖ ఆర్థికవేత్తలతో సమావేశం జరుపుతున్నారు.
2. బంగాళాఖాతం దేశాల బహుళపక్ష సాంకేతిక ఆర్థిక సహకార సంస్థ బిమ్ స్టెక్ సభ్య దేశాల విదేశాంగ మంత్రుల రిట్రీట్ సమావేశాలు ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రారంభమయ్యాయి.
3. దేశంలో ప్రధాన రేవుల అభివృద్ధిని పూర్తి చేసినట్లు కేంద్ర రేవులు, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద్ సోనావాల్ చెప్పారు.
4. ఈరోజు ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నారు.

BUDGET

2024 – 25 కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్రమోది – ఢిల్లీలోని నీతి ఆయోగ్ లో ప్రముఖ ఆర్థికవేత్తలతో సమావేశం జరుపుతున్నారు. బడ్జెట్ పై వారి సలహాలు, అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ బేరీ, ప్రధానమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి పి.కె.మిశ్రా, అగ్రశ్రేణి ఆర్థికవేత్తలు, నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ఈ నెల 22న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండగా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 23న లోక్ సభలో బడ్జెట్ ప్రవేశపెడతారు. నరేంద్రమోది ప్రభుత్వం మూడవ సారి అధికారం చేపట్టిన తరువాత బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి.

NSD

EVE- BIMSTEC

బంగాళాఖాతం దేశాల బహుపక్ష సాంకేతిక ఆర్థిక, సహకార సంస్థ BIMSTEC సభ్య దేశాల విదేశాంగ మంత్రుల రీట్రీట్ సమావేశాలు ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రారంభం అయ్యాయి. కొత్త ఢిల్లీలో అతిథులకు విదేశాంగమంత్రి డాక్టర్ జైశంకర్ స్వాగతం పలికారు. BIMSTEC విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ... కొత్త శక్తులను, వనరులను ప్రేరేపింపజేయడంలోనూ సహకారం అందించడంలోనూ ఈ చర్చలు దోహదపడతాయని అన్నారు. మొదటి భాగం చర్చలు అనుసంధానం, సంస్థాగత నిర్మాణం, వాణిజ్యం, వర్తక సహకారం, ఆరోగ్యం, అంతరిక్షం, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు BIMSTEC సహకారానికి నిబద్ధత మొదలైన అంశాలపై జరుగుతాయని ఆయన తెలిపారు.

NSD

KERALA - SARBANANDA SONOWAL

దేశంలో ప్రధాన రేవుల అభివృద్ధిని పూర్తి చేసిన్నట్టు కేంద్ర రేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్ చెప్పారు. తిరువనంత పురంలోని Vizhinjam లైట్ హౌజ్ వద్ద ఆయన లైట్ హౌజ్ పర్యాటకం భాగస్వాములతో మాట్లాడుతూ... నౌకా రవాణా, సముద్రయాన అభివృద్ధిలో మన పూర్వికులు సెలకొల్పిన నాయకత్వాన్ని పునరుజ్జీవింపజేయాలని అన్నారు. తద్వారా సముద్ర యానం, నౌకారవాణా దేశాలలో మన దేశం ప్రపంచ నాయకత్వం వహించగలదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోది కోరిన విధంగా అంతర్జాతీయ ప్రముఖులతో త్వరలో మరిన్ని లైట్ హౌజ్ లు అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. తిరువనంతపురం లోని Vizhinjam రేవుకు తొలి కంటైనర్ 'San Fernando విచ్చేస్తున్న సందర్భంగా జరిగే అధికారిక స్వాగత కార్యక్రమంలో సర్బానంద్ సోనోవాల్ పాల్గొంటారు. చైనాలోని షామేనీ నుంచి వచ్చిన రవాణా నౌకకు ఈ ఉదయం జలవందనం సమర్పించారు. రేపు జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి Pinarayi Vijayan, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు అధికారులు పాల్గొంటారు.

NSD

NADDA – DAY

ఈరోజు ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నారు. జనాభా పెరుగుదల వల్ల ఎదురయ్యే సవాళ్లను, అవకాశాలను గురించి చర్చించేందకు ప్రతి సంవత్సరం జులై 11న పలు కార్యక్రమాలను నిర్వహిస్తారు. జనాభా సమస్యలను పరిష్కరిస్తూ... సుస్థిరమైన భవిష్యత్ దిశగా ముందుకు సాగేందుకు ఈ దినం పాటిస్తున్నారు. కేంద్ర ఆరోగ్య  శాఖ మంత్రి జె.పి.నడ్డా ఈ సందర్భంగా కొత్త ఢిల్లీలో కుటుంబ నియంత్రణ కోసం రూపొందించిన సుగం మోడల్ ను ఆవిష్కరించారు. మాతా, శిశు ఆరోగ్యం కోసం పాటించవలసిన అంశాలను ఈ నమూనాలో

పొందుపరిచారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలతో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమావేశంలో నడ్డా మాట్లాడుతూ... మన దేశంలో కుటుంబ సంక్షేమం విషయంలో గతం, వర్తమానం, భవిష్యత్ గురించి ఆలోచించడానికి ప్రపంచ జనాభా దినోత్సవం దోహద పడుతుందని తెలిపారు.

NSD

SC-NEET

నీట్ యుజి కేసు విచారణను సుప్రీంకోర్టు ఈనెల 18కి వాయిదా వేసింది. కేంద్ర ప్రభుత్వం జాతీయ పరీక్షా సంస్థ ఎన్.టి.ఏ దాఖలు చేసిన ప్రమాణ పత్రాలకు సంబంధిత కక్షిదారుల తమ స్పందన సమర్పించేందుకు వీలుగా విచారణను వాయిదా వేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. వివాదాస్పదమైన నీట్ వైద్య కోర్సు ప్రవేశ పరీక్షకు సంబంధించి దాఖలైన పలు అభ్యర్థనలను అత్యున్నత న్యాయస్థానం ఈరోజు విచారించవలసి వుంది. మే 5న పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగాయని, తాజాగా మళ్లీ పరీక్ష నిర్వహించాలని పిటీషన్ లో కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి నీట్ ఫలితాల సమాచార సమగ్ర విశ్లేషణ జరపాలని, ఐఐటి మద్రాస్ ను కేంద్ర విద్యాశాఖ కోరినట్లు కేంద్ర ప్రభుత్వం నిన్న సమర్పించిన అదనపు ప్రమాణ పత్రంలో పేర్కొంది. కొందరు విద్యార్థులు ఈరోజు ఢిల్లీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను కలుసుకున్నారు. పరీక్ష జరిగిన తీరు, తమకు ఎదురైన ఇబ్బందులను మంత్రికి వివరించారు.

NSD

UP-FLOOD

ఉత్తరప్రదేశ్ లో షాజహాన్ పూర్ జిల్లాలో వరద ముంపుకు గురైన ప్రజలకు సహాయ, రక్షణ పనులు చేపట్టేందుకు సైన్యం రంగంలోకి దిగింది. గర్ర, ఖనౌత్ నదుల్లో 264 మంది చిక్కుబడిపోయారు. ఇలా ఉండగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాధ్ శ్రావస్తీ, బలరామ్ పూర్ జిల్లాల్లో వరదపీడిత ప్రాంతాలను సందర్శిస్తున్నారు. 12 జిల్లాల్లో 643 గ్రామాలు వరదల వల్ల అతలాకుతలమయ్యాయని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. లకింపూర్ కిర్రీ, సీతాపూర్, ఫిలిబిత్, శ్రావస్తీ, బలరామ్ పూర్, బస్తీ, బారాబంకి, గొండా, బలియా, సిదార్ధ నగర్, కృషి నగర్ తదితర జిల్లాల్లో వరదలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. వేలాది ఎకరాల పంట పొలాలు జలమయ్యాయి. 8 లక్షల మంది వరదల బారిన పడ్డారు. రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. 10 వేల మందిని సహాయ రక్షణ శిబిరాలకు తరలించారు.

NSD

KISHAN

అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి – అని ప్రధానమంత్రి నరేంద్రమోది ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర శాఖ కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. మొక్కను నాటి, పసిబిడ్డలా సంరక్షించాలని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా తెలంగాణాలోని ప్రజలు, ప్రముఖులకు, పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

NSD

INDONESIA RESCUE OP

ఇండోనేషియాలో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా సులవేసి దీవిలో ఆదివారం నాడు అనధికార బంగారు గని త్రవ్వకాలపై కొండ చరియలు విరిగి పడ్డాయి. ఈ ఘటనలో 23 మంది కార్మికులు చనిపోగా, 33 మంది గల్లంతైనట్లు తెలుస్తోంది. గొరంటాలో ప్రావెన్స్ లోని బోన్

బొలాంగో జిల్లాలో భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడ్డాయి. గనుల్లో  గాయపడ్డ 18 మందిని రక్షించారు. 92 మంది గ్రామస్తులు తప్పించుకొని ప్రాణాలు కాపాడుకున్నారు.

NSD

PHILLIPINES-EARTHQUAKE

దక్షిణ ఫిలిప్పీన్ లో ఈ ఉదయం సుల్తాన్ కుదరత్ ప్రావెన్స్ ను 7.0 తీవ్రతతో భూకంపం కుదిపేసిందని ఫిలిప్పీన్ భూప్రకంపనల అధ్యయన సంస్థ తెలిపింది. ఉదయం 10 గంటల 13 నిమిషాలకు సంభవించిన ఈ భూకంపం కేంద్రం తీర పట్టణం పాలెం బ్యాంగ్ కు నైరుతి దిశగా 133 కిలోమీటర్ల దూరంలో 722 కిలోమీటర్ల లోతులో కేంద్రీకృతమై ఉందని ఆ సంస్థ తెలియజేసింది. పొరుగున వున్న మింధనావ్ దీవిలో ప్రావెన్స్ ల పై కూడా ఈ ప్రకంపనల ప్రభావం వుంది.

NSD

DETAILED STOCKS

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచి సన్సెక్స్ ఈ ఉదయం జోరుగా వాణిజ్యం ప్రారంభించినప్పటికీ, సాయంత్రానికి 27 పాయింట్లు కోల్పోయి, 79 వేల 897 పాయింట్ల వద్ద ముగిసింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచి నిఫ్టీ కూడా ఇదే తరహాలో 9 పాయింట్లు కోల్పోయి, 24 వేల 316 పాయింట్ల వద్ద ఈనాటి వాణిజ్య లావాదేవీలు ముగించింది. కాగా, నిఫ్టీ లో 52 వారాల తరువాత 144 కంపెనీల షేర్ల ధరలు ఊపందుకున్నాయి. కాగా, బిఎస్.సిలో 30 కంపెనీలకు గాను, 15 కంపెనీల షేర్ ధరలు పెరిగాయి.

NSD

BJP-APAP

ఢిల్లీ మద్యం విధానంలో అవకతవకలకు సంబంధించి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. కొత్తఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... బిజెపి ఎంపీ మనోజ్ తివారి – ఈ కేసులో 37వ నిందితుడిగా అరవింద్ కేజ్రీవాల్ ను ఈడి చేర్చిందని చెప్పాడు. ఆప్ పార్టీ 38వ నిందితుడిగా ఉందన్నారు. నైతిక విలువలకు కట్టుబడి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని తివారి అన్నారు.

NSD

**KERALA - SARBANANDA SONOWAL**

Union Minister of Ports, Shipping and Waterways, Sarbananda Sonowal said that the development of major ports in the country has been completed. He was addressing the Stakeholders Meet at Vizhinjam light house in Thiruvananthapuram in Kerala today for promoting lighthouse tourism. The Minister said that the leadership set up by our forefathers in the area of shipping and maritime development must be rejuvenated and brought back with the available resources and thus our country will become global leader among the maritime nations. He further added that more lighthouses will be developed soon following international standards, as desired by Prime Minister Narendra Modi, considering the tourism potential.

The Union Minister will participate tomorrow, in the official welcome programme of the arrival of first container ship 'San Fernando” in Vizhinjan Port in Thiruvananthapuram . San Fernando' which set sail from Xiamen Port in China, was welcomed with a water salute today morning. The landing of the ship is a significant milestone in the Kerala’s ambitious economic infrastructure development initiative and fulfilment of a long awaited wish. Chief Minister Pinarayi Vijayan along with State Ministers, dignitaries, officials, and representatives of the public will participate in the event. Thousands of people are expected to witness the historic event. In the upcoming days, the port is expected to witness the arrival of large vessels, solidifying Kerala's place on the global transshipment port map.

**BJP- AAP**

BJP today hit out at the AAP in connection with the alleged irregularities in Delhi Excise policy and demanded resignation of the Delhi Chief Minister Arvind Kejriwal. Addressing media in New Delhi, BJP MP from Delhi Manoj Tiwari said that the Enforcement Directorate in its supplementary chargesheet in the Delhi Excise Policy

Case, has listed Mr Kejriwal as the accused number 37 and the AAP as the accused number 38. Mr Tiwary said, people of Delhi are expecting from Mr Kejriwal to resign from his post on moral ground.

**PRADHAN-NEET**

A group of students met Union Education Minister Dharmendra Pradhan over the NEET-UG examination in New Delhi today. The students shared their experiences about the exam and challenges faced by them.

**EVE- BIMSTEC**

The 2nd Bay of Bengal Initiative for Multi-sectoral Technical and Economic Cooperation (BIMSTEC) Foreign Ministers' Retreat has begun today in New Delhi. External Affairs Minister S. Jaishankar welcomed his counterparts at the event in the national capital. In his opening remarks at the BIMSTEC Foreign Ministers' Retreat, External Affairs Minister, Dr S. Jiishankar said their discussions will be helpful in infusing new energies, resources and commitment into BIMSTEC cooperation. He said, the discussion in the first part of the retreat will revolve around connectivity, institution building, cooperation in trade and business, collaboration in health and space, digital public infrastructure, capacity building as well as weighing on the merits of mechanisms.

Dr Jaishankar also said that Global and regional developments also make it imperative that the forum finds more solutions amongst themselves. He added that there are longstanding goals including capacity building and economic cooperation that have acquired a new urgency.

**PHILLIPINES-EARTHQUAKE**

An offshore earthquake with a preliminary magnitude of 7.0 struck Sultan Kudarat province in the southern Philippines today morning, the Philippine Institute of Volcanology and Seismology reported.

The institute said, the quake, which occurred at 10.13 a.m. local time, hit at a depth of 722 kilometres, about 133 kilometres southwest of Palembang, a coastal town.

The tremor was also felt in nearby provinces on Mindanao, the country's second-largest island, including Davao Occidental, Davao Oriental, Sarangani, Davao de Oro, Davao del Norte and Cotabato.

The institute said, the tectonic quake will trigger aftershocks but will not cause damage. It added that the earthquake will not trigger a tsunami.

The archipelagic Philippines has frequent seismic activities due to its location along the Pacific Ring of Fire.

**INDONESIA RESCUE OP**

In Indonesia, incessant rains have halted the search for miners believed to be trapped under a landslide that engulfed an unauthorized gold mine on Sulawesi island on Sunday. At least 23 people are confirmed dead and 33 reportedly missing.

Heavy rains have triggered the landslide in Bone Bolango district of Gorontalo province in Indonesia over the weekend. Indonesia's National Search and Rescue Agency reported that 18 injured people were rescued from the mining site while 92 villagers managed to escape at the time of accident. More than 270 people, including security personnel, have been deployed for search and rescue operation over the last two days.

Indonesia is prone to landslides during the rainy season.

**DETAILED STOCKS**

Indian Equity Benchmark Indices Sensex and Nifty dropped 0.03 percent, ended flat after opening high today. The BSE Sensex slid 27 points, or 0.03 percent, to close at 79,897.

Similarly, the NSE Nifty shed 9 points, or 0.03 percent, to close at 24,316.

In the NSE Nifty Index, 144 Companies hit their 52 week high, 8 hit their 52 week low.

In the broader market at the BSE, the Mid-Cap index up by 0.34 percent, while the Small-cap index rose 0.57 percent.

15 out of 30 companies registered gains in the Sensex index.

The top three gainers today were ITC 1.64 percent, Tata Motors 1.52 percent and Asian Paint 0.93 percent.

Conversely, the three major laggards were, Bajaj Finance 1.48 percent, Mahendra and Mahendra 1.24 percent and NTPC 1.14 percent.

In Sectoral Indices at the BSE, 15 out of 20 sectors logged gain.

The top three gainers were, Oil and Gas 1.68 percent, Energy 1.2 percent and Services 1.13 percent.

Conversely, the 3 major laggards were, Realty 1.41 percent, Auto 0.43 percent and Power 0.39 percent.

The overall Market breadth at the BSE was positive. Out of 4,023 Companies, the shares of 2,172 companies advanced, 1,739 declined and 112 remain unchanged.

**UP-FLOOD**

In Uttar Pradesh, army has been called in for help in rescue and relief operation. Central Surya command sent two columns to Shahjahanpur district for help in rescue work. There is cute more than 264 people trapped in the current of Garra and khannaut rivers. Meanwhile, Chief Minister Yogi Adityanath is visiting the flood affected areas of Shravasti and Balrampur districts of Tarai region today.

Our correspondent reports, 633 villages of 12 districts are reeling under the flood fury. The districts are Lakhimpur Khiri, Sitapur, Pilibhit, Shravasti, Balrampur, Basti, Barabanki, Gonda, Ballia, Siddharth Nagar, Shahjahanpur and Kushinagar. Thousands of acres of agricultural land is inundated in water due to flood and around 8 lakh people are affected. Rail route connecting Mailani junction to Gonda is submerged while Elgin road bridge connecting Barabanki to Gonda, Bahraich and other Nepal bordering districts has developed cracks. More than 10 thousand people have been shifted to secure locations by the rescue and relief teams.